కమలంలో వీడని ఉత్కంఠ

బీజేపీలో ఉత్కంఠ కొనసాగుతుంది. అంబర్‌పేట నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎవరు అనే దానిపై రోజురోజుకూ సరికొత్త ఊహాగానాలు వెలుగులోకి వస్తున్నాయి. బీజేపీకి కంచుకోటగా భావిస్తున్న అంబర్‌పేట నియోజకవర్గంలో టికెట్ కేటాయింపుపై నెలకొంటున్న జాప్యం ప్రస్తుతం ఆ పార్టీవర్గాల్లో ప్రధాన చర్చనీయంశంగా మారింది.

- అంబర్‌పేట అభ్యర్థిపై కొనసాగుతున్న సస్పెన్స్
- కిషన్‌రెడ్డి బరిలో ఉండరనే అని సంకేతం
- ఉత్సాహంగా ఆశావహుల ప్రయత్నం
- పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు వైపే ఆధిష్టానం మొగ్గు?
- ఎప్పటికప్పుడు ఫ్లాష్.. ఫ్లాష్ సర్వేలు

అంబర్‌పేట: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఖారరు అయినప్పటికి బీజేపీ గెలిచే స్థానాల్లో అంబర్‌పేట మొదటి వరుసలో ఉంటుందని భావించిన స్థానంలో సైతం సస్పెన్స్ నెలకొనడం విశేషం. నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి పటిష్టంగా ఉన్నా పార్టీకి అభ్యర్థి ఎంపికలో ఆధిష్టానం తెల్చుకోలేకపోవడం గమనార్హం.

గతంలో క్లారిటీలో ఫస్ట్...

గత నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిపై ముందే పక్క స్పష్టత వచ్చేది. కేంద్ర మంత్రి, రాష్ట బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాలుగు పర్యాయలుగా అంబర్‌పేట బరిలో నిలిచి మూడు దఫాలుగా విజయం సాధించారు. ఇతర పార్టీల కంటే ముందుగానే ప్రచారంలో బీజేపీ అభ్యర్థి, పార్టీ శ్రేణులు ప్రచారంలో ముందు వరుసలో ఉండేవారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రచారంలో ముందు వరుసలో ఉంది. మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ ఓట్లు అంబర్‌పేట్‌లో పార్టీ దక్కించుకుంది. అంతేకాకుండా రాష్ట అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన అంబర్‌పేటపై ఉత్కంఠ కొనసాగడం ప్రస్తుతం అందరినీ ఆలోచింపజేస్తోంది

పెరిగిపోతున్న ఆశావహుల జాబితా...

అంబర్‌పేట నుంచి కిషన్‌రెడ్డి బరిలో ఉండే అవకాశం లేదని కొద్ది రోజుల క్రితమే సంకేతాలు వెలువడటాతో ఆశావాహుల జాబితా ఒక్కసారిగా పెరిగిపోయింది. కిషన్‌రెడ్డి బరిలో లేకుంటే బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ ఎస్.గౌతమ్ రావుకు అవకాశం ఉంటుందని పార్టీ శ్రేణులు స్పష్టమైన సమాచారం వెళ్లినట్లు తెలుస్తోంది. గౌతమ్ రావు సైతం మూడేళ్లుగా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూనే అంబర్‌పేటపై దృష్టి సారించారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా తీరిక లేకుండా ఉండటంతో పార్టీ కార్యకర్తలకు ప్రత్యామ్నయంగా నాయకుడిగా గౌతమ్‌రావు వ్యవహరించారు. ఇప్పటివరకు గౌతమ్‌రావుకే టికెట్ అనుకున్నప్పటికీ మరికొంతమంది నేతల పేరు తెర మీదకు వస్తున్నాయి. అందులో ప్రధానంగా ఇటీవల బీజేపీలో చేరిన మాజీ మంత్రి కృష్ణ యాదవ్, గవర్నర్ బండారు దత్తత్రేయ కూతురు విజయలక్ష్మి పేర్లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా బీసీ కార్డుపై కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు సైతం ఆశలు పెట్టుకున్నారు.

ఫ్లాష్ ఫ్లాష్ సర్వేలు...

కిషన్‌రెడ్డి బరిలో లేకపోవడంతో నియోజకవర్గాన్ని చేజార్చుకోకూడదనే అంశంపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. నిత్యం ఫ్లాష్ సర్వేలు నిర్వహిస్తూ ఓటరు నాడి, అభ్యర్థిపై కసరత్తు చేస్తుంది. నియోజకవర్గ ఓటర్లకు పూటకు ఒక ఫోన్ కాల్ సర్వేపై వస్తుండటంతో అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఊహించని పేర్లు సర్వేలో పొందుపరిచి అభిప్రాయం అడగడం నియోజవర్గంలో చర్చనీయంగా మారింది.

క్లుప్తంగా

దళితులు ఐక్యతతోనే రాజకీయాల్లో రాణిస్తారు

మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



మాట్లాడుతున్న నర్సింగ్‌రావు చిత్రంలో సర్వే

ముషీరాబాద్: దళితులు ఐక్యంగా ఉంటేనే రాజకీయాల్లో రాణిస్తారని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని దేవుడి తోటలో అరుంధతి బంధు సేవా మండలి వార్షికోత్సవాలు, దసరా బిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్వే మాట్లాడుతూ... విద్యా రంగంలో రాణిస్తూనే రాజకీయాల్లో పట్టుసాధించి పదవులు పొందేలా కృషి చేయాలన్నారు. అరుంధతి బంధు సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.పి.నర్సింగ్‌రావు, గ్రేటర్ అధ్యక్షుడు బి.నర్సింగ్‌రావు, మాదిగల అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పొమ్ము ప్రవీణ్‌కుమార్, సీనియర జడ్జీ జోత్స్నారాణి, కవి సంగీతపు రాజలింగం, సినీ డైరెక్టర్ అమరేందర్, ఎయిర్‌పోర్స్ అకాడమీ అధికారి జవ్వాజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కవాడిగూడ: స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం కవాడిగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్ యాదవసేనా సంఘం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ చెకప్, బీపీ, షుగర్, ఆర్థోపెడిక్, దంత, కార్డియాలజీ, కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్ల అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. నిర్వాహకులు నీలం లక్ష్మణ్ యాదవ్, నీలం వేణుయాదవ్, సంజీవ్‌యాదవ్, కార్తీక్ యాదవ్, శ్రీనివాస్, బ్రహ్మాములు పాల్గొనగా శ్రీ భగవాన మహవీర్, వికలాంగు సాహితీ సమితి, మెడికోవర్ ఆస్పత్రి, ఎల్‌సీఎస్ దండు ఐ ఇనిస్టిట్యూట్ వైద్యులు హాజరై వైద్య సేవలు అందించారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ సైనిక దాడులను ఆపాలి



నిరసనలో పాల్గొన్న నాయకులు

ముషీరాబాద్: పాలస్తీనాపై జత్యాహంకార ఇజ్రాయిల్ సాగిస్తున్న దూరాక్రమణ సైనిక దాడులను ఆపాలని, తమ దేశ రక్షణ కోసం అలుపెరగని పోరాటం సాగిస్తున్న పాలస్తీనా ప్రజా పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూ విద్యానగర్‌లోని సీపీ భవన్ వద్ద సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ నగర కమిటీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వం పాలస్తీనాపై ఇజ్రాయిల్ సైనిక దాడులను ఆపాలని, పాలస్తీనా ప్రజా పోరాటానికి మద్దతుగా నిలవాలన్నారు. పార్టీ నగర నాయకులు జి.అనురాధ అధ్యక్షతన వహించగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పరశురాం, రాష్ట్ర నాయకుడు రియాజ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మంద నవీన్, పి.నాగరాజు, పీవోడబ్ల్యూ నగర అధ్యక్షురాలు ఎం.సరళ, సీపీ భవన్ ఇంచార్జీ మల్లిక్, పీడీఎస్‌యూ నగర నేత శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు అనాథలను ఆదుకోవాలి

కవాడిగూడ: నిరుపేదలు, అనాథలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని భారత్ సేవాశ్రామం సంఘ్ హైదరాబాద్ శాఖ కార్యదర్శి స్వామి వెంకటేశ్వరానంద సూచించారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని భాగ్యనగర్ గోసేవా వద్దభారత్ సేవాశ్రామం సంఘ్ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిరుపేదలు, అనాథలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామి వెంకటేశ్వరానంద మాట్లాడుతూ... నిరుపేదలు, అనాథలను ఆదుకునేందుకు సేవాశ్రామ్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ, యూనిఫామ్‌లు, నిరుపేదలకు బట్టలు, సీతాకాలంలో ఫుట్‌పాత్‌లపై నిద్రించేవారికి, చలి నుంచి తట్టుకోవడానికి దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని ఆయన వెల్లడించారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న స్వామి వెంకటేశ్వరానంద

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్



అంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరుకు హారతి పడుతున్న మహిళ

అంబర్‌పేట్: బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమా పథకాలే తమను గెలిపిస్తాయని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం గోల్నాక, అంబర్‌పేట డివిజన్‌లలో పార్టీ శ్రేణులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు స్థానికులు అతనికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ... ఐదేళ్లలో నియోజవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. తను చేసిన అభివృద్ధే తనను ఎన్నికల్లో గెలిపిస్తుందని చెప్పారు. నియోజకవర్గ ఓటర్లు తన గెలుపును కోరుకుంటున్నారని చెప్పారు. అంబర్‌పేట కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు, సిద్ధార్థ ముదిరాజ్, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నల్లకుంట: బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి వన్నాడి రమ్య తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం సాయంత్రం వంద మంది అనుచరులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కాలేరు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు నల్లకుంట డివిజన్ పరిధిలోని టీఆర్టీ కాలనీ, అంజయ్యనగర్, సంజయ్ గాంధీ నగర్‌లలో ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, రమణానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కాచిగూడ: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బర్కత్‌పురాలోని బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పలువురు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి వారిని పార్టీలోకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. మోహన్ నాయుడు, సునిల్, సోమ్, అశ్విన్, భాస్కర్ యాదవ్, రాఘవేంద్ర, వినోద్, సుజిత్, శ్రీకాంత్, మధు, శ్రద్ధ జోషి, తదితరులతో పాటు 60 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. తెలంగాణ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 20 ఏళ్లు వెనక్కి పోయిందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు అన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా, మద్యం తెలంగాణగా బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, శ్యామ్‌రాజ్, ప్రశాంత్ జోషి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న డాక్టర్ చీమ శ్రీనివాస్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని తమ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి నెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కేటాయింపులు జరపాలని, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్ పాస్, ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా ఉద్యమకారులను గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల ఊసెత్తకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం ఉద్యమకారుల ఫోరం నూతన స్టీరింగ్ కమిటిని ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కె.వి.కృష్ణారావు, కన్వీనర్లుగా పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, మహిళా కన్వీనర్‌గా పోతు జ్యోతిరెడ్డి, దక్షణ తెలంగాణ కన్వీనర్‌గా ఎ.వెంకటేష్‌గౌడ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్‌గా గుండెటి ఎల్లైయ్యాయాదవ్, కో చైర్మన్‌గా నారాయణ సింగ్, కుమారస్వామి తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బతుకమ్మ సంబరాల లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానం



లక్కీడ్రాలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ చౌక్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ ఆడిన మహిళలకు ఇచ్చిన కూపన్‌లను ఆదివారం రాంనగర్ మీసేవా కేంద్రం వద్ద లక్కీ డ్రా తీశారు. మొదటి బహుమతి పొందిన బి.రేఖకు శ్రీనివాస సారీ హౌస్ అధినేత యాదగిరి పట్టుచీరను అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన భాగ్యకు శ్రీనివాస టెక్స్‌టైల్స్ అధినేత విజయ్‌కుమార్ ఫ్యాన్సీ సారీని, తృతీయ బహుమతి పొందిన సునీతకు అంబిక సారీస్ అధినేత శివ ఆధ్వర్యంలో ఫ్యాన్సీ సారీని అందించారు. సాయినాథ్ కట్‌పీస్ సెంటర్ ఆధ్వర్యంలో 4వ బహుమతిని 19 మందికి అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు నేత శ్రీనివాస్, శ్యాంసుందర్, కొండపల్లి మాధవ్, బల్లా శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, సయ్యద్ అస్లాం, బొట్టు శ్రీను, అమ్జద్, నాని, టక్కర్ శ్రీనివాస్, మహిళాధ్యక్షురాలు కె.సాయిప్రసన్న, శైలజ, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్ యాదవ్, కరణం సురేష్, బీజేపీ నాయకులు నరేష్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు



భోలక్‌పూర్‌లో కవాతులో పాల్గొన్న డీసీపీ వెంకటేశ్వర్లు తదితరులు

ముషీరాబాద్: రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం ముషీరాబాద్ నుంచి బోలక్‌పూర్ మీదుగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ కవాతు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రోడ్లపై ఇతరులకు అంతరాయం కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించవద్దని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. అడిషనల్ డీసీపీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, గాంధీనగర్ ఏసీపీ రవికుమార్, ఇన్‌స్పెక్టర్లు జహంగీర్‌యాదవ్, రవి, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నాయి.

కాంగ్రెస్ విజయం ఖాయం



ప్రేయర్ పవర్ చర్చ్ వద్ద ప్రచారం చేస్తున్న అంజన్‌కుమార్‌యాదవ్

ముషీరాబాద్: శాసనసభ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అంజన్ కుమార్‌యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ముషీరాబాద్ డివిజన్‌లోని ప్రేయర్ పవర్ చర్చ్‌లో క్రైస్తవులను కలిసి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం చర్చ్ బయట కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఆరు గ్యారంటీలను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనయాదవ్, పట్నం నాగభూషణంగౌడ్, ముషీరాబాద్ బి-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, మురళి మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సుందరకాండ పారాయణం



సుదరకాండ పారాయణ చేస్తున్న భక్తులు

నల్లకుంట: నల్లకుంట టీఆర్టీ కాలనీలోని కుసుమ హరనాథ ఆశ్రమంలో ఆదివారం మాసోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులచే నిర్వహించిన సుందరకాండ పారాయణ, భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

నాగమయ్యకుంటలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచారం



నాగమయ్యకుంటలో ప్రచారం చేస్తున్న ముత్యాల రాజేష్

ముషీరాబాద్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధి కోసం ధర్మ సమాజ్ పార్టీకి ఓటు వేయాలని ఆ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ముత్యాల రాజేష్ కోరారు. ఆదివారం అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంట బస్తీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి ధర్మ సమాజ్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సంతోష్, మోహన్‌రాజ్, సాయిగోపాల్, నర్సింగ్‌రావు, ఆనంద్, భవానీ, మహారాణి తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలకు కాంగ్రెస్ నేతల సత్కారం

చిక్కడపల్లి: ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలను కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా ఆదివారం గాంధీనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయుకుల పాత శివకుమార్(జగన్), గడ్డం రాజేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెన్నెలను వారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం: సీసీఐ

నల్లకుంట: వినియోగదారుల హక్కుల పరిరక్షణలో కన్జూమర్ కోఆర్డిషన్ కౌన్సిల్(సీసీఐ) ముందుంటుందని సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి చెప్పారు. ఆదివారం నల్లకుంటలోని సీసీఐ కార్యాలయంలో వినియోగదారుల చైతన్య సదస్సు జరిగింది. హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి, బీజేపీ మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఎం.ఐజాక్ రాజ్, డాక్టర్ హరిప్రియా రెడ్డి, స్వచ్ఛభారత్ కన్వీనర్ అమీనా బేగం, దొంతి శిల్పారెడ్డి, పూర్ణ చందర్ గౌడ్, కెఎస్. సుప్రభా, కల్పనా దత్, రాజేశ్వరి, నీలాగౌడ్, వెంకట్, సుజాత, గంధమల్ల శ్రీనివాస్ తదితరులకు సీసీఐ గుర్తింపు కార్డులను అందజేసి మాట్లాడారు.

జీవితాంతం పాటలు రాస్తూనే ఉంటా: అందెశ్రీ

లిబర్టీ: తెలంగాణపై తెలుగు నేలపై బతికున్నంత వరకు పాటలు రాస్తానని ప్రముఖ రచయిత అందెశ్రీ అన్నారు. పాట తనకు ప్రపంచమని నొక్కి చెప్పారు. దళిత బహుజన విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు వలిగొండ శ్రీనివాస్ ప్రముఖ రచయిత తెలంగాణ ఉద్యమంలో చైతన్య గీతాలతో ప్రజల్లో ఆలోచన కల్పించిన అందెశ్రీని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో అనేక పాటలు రాసి ప్రజల్లో చైతన్యాన్ని నింపి ఉద్యమాలకు అగ్రభాగాన నిలిచేలా చేశారని తెలిపారు. వలిగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... అందెశ్రీ రాసిన పాటలు విద్యార్థులను, యువతను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయని గుర్తు చేశారు. అందెశ్రీ గురించి స్థానం కల్పించాలని సూచించారు. తెలంగాణ పాట అందెశ్రీ మాట తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు.

బీజేపీలో చేరిన ముదిరాజ్ సంఘం నేత

కాచిగూడ: బీజేపీ అధిష్టానం తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడంతో పలువురు బీసీ సంఘాల నేతలు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు పార్టీలో చేరుతున్నారని బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. అఖిల భారత ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ ఆదివారం తన అనుచరులతో ఆదివారం ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు.



వెంకటేశ్వర్ ముదిరాజ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్

బీజేపీ టికెట్ పద్మశాలీ బిడ్డకు ఇవ్వాలి



కిషన్‌రెడ్డిని కలిసిన పద్మశాలీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

నల్లకుంట: బీజేపీ నుంచి అంబర్‌పేట నియోజకవర్గం టికెట్ పద్మశాలీ బీసీ బిడ్డ వనం రమేష్‌కు కేటాయించాలని నియోజకవర్గం పద్మశాలీ సంక్షేమ సంఘం బీజేపీ అధిష్టానాన్ని కోరింది. ఆదివారం పద్మశాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి హరి, ఉపాధ్యక్షుడు శంకర్‌గారి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి సిలివేరి జయసింహ, సంయుక్త కార్యదర్శి కైరంకొండ శ్రీకాంత్ తదితరులు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ నేతలను కలిసిన అభ్యర్థి రోహిణ్‌రెడ్డి



అంబర్‌పేట మహంకాళీ ఆలయంలో స్థానిక కాంగ్రెస్ నేతలతో రోహిణ్‌రెడ్డి

అంబర్‌పేట: కాంగ్రెస్ అంబర్‌పేట నియోజకవర్గం అభ్యర్థిగా ఖరారైనా రోహిణ్‌రెడ్డి నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలిశారు. ఆదివారం నియోజకవర్గంలో మాజీ కార్పొరేటర్లు, కార్పొరేటర్లుగా పోటీ చేసిన నాయకులు, సీనియర్లు, డివిజన్ అధ్యక్షులను ఆయన వ్యక్తిగతంగా కలిసి తనకు అండగా నిలువాలని కోరారు. తాను స్థానికుడినని... మద్దతుగా ఉంటే మీలో ఒకరిగా ఉండి ఎన్నికల్లో విజయం సాధిస్తానని అందరిని ఆయన కోరారు. మాజీ కార్పొరేట్లు పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, నారాయణస్వామి, సీనియర్ నాయకులు లక్‌పతి యాదగిరి గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, కోటం అనిల్, సుధాకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు భరోసా

- ముషీరాబాద్‌లో లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్



ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

కవాడిగూడ: బీఆర్ఎస్ పాలనే ప్రజలకు భరోసా అని, ముషిరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపామని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం కవాడిగూడ డివిజన్ ప్రధాన రోడ్డులోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్త బజార్, మసీద్ గల్లీ, సింగాడికుంటా రోటరీ కాలనీ, ముగ్గు బస్తీ, మల్లయ్యహోటల్ చౌరస్తా, ఉన్నికోట, చిత్రాల నగర్ బస్తీ తదితర ప్రాంతాలలో ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ... బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ వెంట ప్రజలంతా నడవాలన్నారు. రాష్ట్రానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసింది ఏమీలేదన్నారు. సీసీ, లింక్ రోడ్లు, హరితహారం, ఆసరాపెన్షన్‌లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ వంటి ఎన్నో ఆదర్శనీయమైన పథకాలతోపాటు ముషీరాబాద్ సమగ్ర అభివృద్ధికి కృషిచేశామన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహా, కవాడిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శులు వల్లాలశ్యామ్ యాదవ్, ఎన్.డి.సాయికృష్ణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ రావు, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్, సీనియర్ నాయకులు శివముదిరాజ్, మాజీ కార్పొరేటర్ రవీందర్, ముఠా పద్మనరేష్, యువజన నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాయకురాళ్లు మాధవి, రూప తదితరులు పాల్గొన్నారు.